**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు:

8328649322, 9398236146.



# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి


## గవర్నర్‌తో సీఎం రేవంత్ భేటీ



**హైదరాబాద్, మే 12:** రాజ్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ఉదయం భేటీ అయ్యారు. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు, దేశంలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో గవర్నర్‌తో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పరిస్థితులు, శాంతిభద్రతల గురించి గవర్నర్‌కు ముఖ్యమంత్రి వివరించారు. సుమారు 20 నిమిషాలపాటు జరిగిన ఈ సమావేశంలో జాతీయస్థాయి అంశాలు, రాష్ట్రంలో పరిస్థితులు, ఇతర కీలక అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం. కాగా ప్రపంచ సుందరీమణులకు ఫలక్‌నుమా ప్యాలెసలో ప్రభుత్వం తరపున ఇచ్చే విందులో గవర్నర్‌ను పాల్గొనాల్సిందిగా సీఎం ఆహ్వానించారు. అలాగే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు హాజరుకావాలని కూడా గవర్నర్‌ను రేవంత్ ఆహ్వానించారు. సీఎంతోపాటు మంత్రి శ్రీధర్ బాబు కూడా గవర్నర్‌తో సమావేశమయ్యారు.


సంపుటి : 1 | సంచిక : 281 | మంగళవారం 13-05-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.


# 3లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాం

## రాష్ట్రంలో లక్షకుపైగా ఉద్యోగాలు సృష్టించాం

- సాఫ్ట్‌వేర్, లైఫ్ సైన్సెస్ రంగాలకు ప్రోత్సాహం - ఆర్థిక అభివృద్ధి కోసం పరిశ్రమలకు మద్దతు
- నానక్‌రాంగూడలో సొనాటా ఏఐ కేంద్రాన్ని - ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, మే 12:** తెలంగాణ రాష్ట్రానికి 2023 డిసెంబరు నుంచి ఇప్పటివరకు కొత్తగా రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. దేశీయంగా, అంతర్జాతీయంగా పెట్టుబడుల ఆకర్షణలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని చెప్పారు. మూడు దశాబ్దాలుగా హైదరాబాద్‌లోని బేగంపేట కేంద్రంగా ఉన్న సొనాటా సాఫ్ట్‌వేర్ కంపెనీ ఐటీ కారిడార్‌కు విస్తరించింది. నానక్‌రాంగూడలోని వంశీరాం సువర్ణదుర్గ టెక్ పార్క్‌లో 2లక్షల చదరపు అడుగుల్లో కొత్త కార్యాలయాన్ని ఏర్పాటు చేసింది. నూతన ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) కేంద్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సొనాటా సాఫ్ట్‌వేర్ ఏఐను ఉపయోగించి పర్యావరణ వ్యవస్థలను రూపొందించడం గర్వకారణమన్నారు. హైదరాబాద్ మహానగరం సాఫ్ట్‌వేర్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో జీసీసీ (గ్లోబల్ కేపబిలిటీ సెంటర్)కి హబ్‌గా మారిందని పేర్కొన్నారు. అలాగే ఏఐ-రెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకూ హైదరాబాద్ కేంద్రంగా మారిందని తెలిపారు. మైక్రోసాఫ్ట్, కాగ్నిజెంట్, హెచ్‌సీఎల్ టెక్, ఇన్ఫోసిస్, విప్రో వంటి ఐటీ దిగ్గజ కంపెనీలు హైదరాబాద్‌లోని తమ క్యాంప్‌సలను విస్తరిస్తున్నాయన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం పనిచేస్తూనే.. పరిశ్రమలకు మద్దతు ఇస్తూ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తోందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లోని సముద్ర ఓడరేవుతో అనుసంధానించేందుకు ఇక్కడ డ్రైపోర్ట్ నిర్మిస్తున్నామన్నారు. ఫ్యూచర్ సిటీలో ఏఐ నగరం, యంగ్ ఇండియా స్కిల్స్, స్పోర్ట్స్ యూనివర్సిటీలు, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

### ప్రతీ కంపెనీ హైదరాబాద్‌కు బ్రాండ్ అంబాసిడర్

ప్రపంచంలోనే గొప్ప ఈవెంట్లలో ఒకటిగా పేరుపొందిన మిస్ వరల్డ్ పోటీలు హైదరాబాద్‌లో జరుగుతుండడం మనందరికీ గర్వకారణమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మరిన్ని ప్రపంచ ఈవెంట్లను తెలంగాణలో నిర్వహించడానికి ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని తెలిపారు. తెలంగాణ రైజింగ్ కార్యాచరణ ద్వారా ఆర్థికాభివృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగాలు, మౌలిక సదుపాయాలు, సంక్షేమం సమతుల్యంగా సాగుతోందని, ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగడంలో, హైదరాబాద్‌ను అత్యద్భుత నగరంగా మార్చడంలో అందరి సహకారం కోరుతున్నామని చెప్పారు. ఇక్కడి ప్రతీ కంపెనీ హైదరాబాద్‌కు బ్రాండ్ అంబాసడర్లుగా మారాలని, మన విజయాలను ప్రపంచానికి చూపాలని ఆయన అన్నారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ఏఐ, మెషిన్ లెర్నింగ్ లాంటి ఎమర్జింగ్ టెక్నాలజీసలో ప్రపంచంలోనే తెలంగాణను లీడర్‌గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. తెలంగాణను ఏఐ లీడర్‌గా మార్చేందుకు ఇప్పటికే కసరత్తు ప్రారంభించామని చెప్పారు. ఏఐ సిటీకి శ్రీకారం చుట్టామని, ఈ సిటీలో భాగస్వామయేందుకు మైక్రోసాఫ్ట్ లాంటి టెక్ దిగ్గజ సంస్థలు ఆసక్తి చూపిస్తున్నాయని పేర్కొన్నారు. ఏఐలో ప్రపంచ స్థాయి నిపుణులను తయారు చేసేందుకు జూన్ లేదా జూలై నెలలో ఏఐ యూనివర్సిటీని ప్రారంభించబోతున్నామన్నారు. పౌర సేవలను ఏఐతో అనుసంధానించి ప్రజల ముంగిట చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

## అణ్వస్త్ర బెదిరింపులను

# సహించం

### ఉగ్రవాదులు, వారికి ఆశ్రయమిచ్చే ప్రభుత్వాల్ని వేర్వేరుగా చూడం

- నుదుట సిందూరాన్ని తుడిచే సాహసం చేస్తే వాటి
- ప్రధాన కార్యాలయాలనే తుడిచిపెట్టేశాం
- సరిహద్దుల్లో దాడికి సిద్ధమైతే..
  పాక్ గుండెలపైనే దాడులు చేశాం
- భద్రతా బలగాల తెగువ, పరాక్రమం తిరుగులేనివి
- ఉగ్రవాదం, వాణిజ్యం ఒకే బాటలో పయనించలేవు..
- రక్తం, నీళ్లు కలిసి ప్రవహించ లేవు..
- జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలో
  ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



**న్యూఢిల్లీ, మే 12:** అణు బెదిరింపులకు భారత్ బెదిరేది లేదని, అణ్వస్త్ర బ్లాక్ మెయిలింగ్‌ను ఏమాత్రం సహించేది లేదని పాకిస్థాన్‌కు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తేల్చి చెప్పారు. అణ్వస్త్ర బూచిని చూపించి ఉగ్రవాద స్థావరాలను నిర్వహిస్తే కచ్చితమైన, నిర్ణయాత్మక దాడులు తప్పవని హెచ్చరించారు. ఉగ్రవాదులకు, ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే వారికి మధ్య ఏమాత్రం తేడా లేదని, ఉగ్రవాద నాయకులను, వారికి ఆశ్రయం ఇచ్చే ప్రభుత్వాలను భారత్ వేర్వేరుగా చూడదని పునరుద్ఘాటించారు. భారత సైన్యం హతమార్చిన ఉగ్రవాదుల అంత్యక్రియలకు పాకిస్థాన్ సైనికాధికారులు హాజరయ్యారని, దీనిని ప్రపంచమంతా చూసిందని, ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదంలో పాకిస్థాన్ పూర్తిగా కూరుకుపోయిందనడానికి ఇది మరో నిదర్శనమని చెప్పారు. మన కుమార్తెలు, చెల్లెళ్ల నుదుటిపై సింధూరాన్ని తుడిచే సాహసాన్ని ఉగ్రవాదులు చేశారని, దానికి ప్రతిగా ఉగ్రవాదం ప్రధాన కార్యాలయాలనే తుడిచిపెట్టేశామని, దాంతో, సిందూరాన్ని తుడిచేస్తే పరిణామాలు ఎలా ఉంటాయో ఇప్పుడు ప్రతి ఉగ్రవాదికి తెలిసిందని అన్నారు. మన సరిహద్దుల్లో దాడులు చేయడానికి పాకిస్థాన్ సిద్ధమైందని, కానీ, భారత్ మాత్రం నేరుగా దాని గుండెలపైనే తన్నిందని చెప్పారు. ఉగ్రవాదంపై పోరును ఆపరేషన్ సిందూర్ పునర్ నిర్వచించిందని, సరికొత్త బెంచ్ మార్క్‌ను నిర్దేశించిందని వ్యాఖ్యానించారు. పాకిస్థాన్‌లో భారత్ సృష్టించిన యుద్ధ బీభత్సానికి తట్టుకోలేక ఆ దేశం కాళ్ల బేరానికి వచ్చిందని, మరోసారి ఉగ్రవాదానికి పాల్పడబోమని చెప్పిందని, అందుకే తాము కూడా కాల్పుల విరమణకు అంగీకరించామని చెప్పారు. పాకిస్థాన్‌లో చర్చలంటూ జరిగితే ఉగ్రవాదం, పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను అప్పగించడంపైనేనని తేల్చి చెప్పారు. ఉగ్రవాదం, చర్చలు ఒకేసారి జరగవని, ఉగ్రవాదం, వాణిజ్యం ఒకే బాటలో సాగవని, రక్తం, నీళ్లు ఒకేసారి ప్రవహించవని స్పష్టం చేశారు. పహల్గాంలో ఉగ్ర దాడి.. అనంతరం ఉగ్రవాదుల పీచమణచడానికి భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో సోమవారం రాత్రి 8 గంటలకు ఆయన జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే... ఆపరేషన్ సిందూర్ అనేది కేవలం ఒక్క పేరు మాత్రమే కాదు.. అది కోట్లాదిమంది భారతీయుల భావోద్వేగాలకు ప్రతీక. న్యాయం జరగాలని చేసిన దృఢమైన సంకల్పం. దీనినే ఈనెల ఆరేడు తేదీల్లో ప్రపంచం మొత్తం చూసింది. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలు, శిక్షణ శిబిరాలపై మన సైనిక బలగాలు కచ్చితమైన దాడులు చేశాయి. వాటిని తిరుగులేని దెబ్బతీశాయి. భారత్ ఇంత సాహసోపేతమైన అడుగులు వేస్తుందని ఉగ్రవాదులు ఎన్నడూ ఊహించి ఉండరు. కానీ, మాకు దేశమే తొలి ప్రాధాన్యమనే సంకల్పంతో జాతి మొత్తం ఏకమైంది. దృఢమైన నిర్ణయాలు తీసుకున్నాం. ప్రభావశీల ఫలితాలు వచ్చాయి.

## మార్చి నెలలో వాణిజ్య పన్నుల వృద్ధి 6 శాతం

### క్యాబినెట్ సబ్ కమిటీ భేటీలో డిప్యూటీ సీఎం



హైదరాబాద్, మే 12: గడిచిన సంవత్సరం మార్చి నెలతో పోలిస్తే.. 2024-25 ఆర్థిక సంవత్సరం మార్చి నెలలో వాణిజ్య పన్ను వసూళ్లలో 6 శాతం మేర వృద్ధి నమోదైందని, ఇది మంచి పరిణామమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆదాయ వనరుల సమీకరణపై క్యాబినెట్ సబ్ కమిటీ సచివాలయంలో భట్టి అధ్యక్షతన సమావేశమైంది. ఇందులో కమిటీ సభ్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. గడిచిన ఏడాది(2023-24) మార్చి లో వసూలైన జీఎస్టీ, వ్యాట్ కంటే ఈసారి మార్చిలో రూ.600 కోట్ల వృద్ధి ఉంటుందని అంచనా వేయగా.. రూ.500 కోట్ల ఆదాయం ఖజానాకు సమకూరిందని తెలిపారు.

## పది ఉపగ్రహాలతో నిత్యం పహారా: ఇస్రో

**ఇంఫాల్, మే 12:**
ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో దేశ ప్రజల భద్రత, రక్షణ నిమిత్తం కనీసం పది ఉపగ్రహాలు ఆకాశంలో నిరంతరం పహరా కాస్తున్నాయని ఇస్రో చైర్మన్ వి నారాయణన్ అన్నారు. మణిపూర్‌లోని ఇంఫాల్‌లో జరిగిన సెంట్రల్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ (సీఏయూ) స్నాతకోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాకిస్థాన్‌తో ఉద్రిక్తతల మధ్య దేశ భద్రత కోసం ఇస్రో చేస్తున్న కృషిని వివరించారు. 'మన ఇరుగు పొరుగు దేశాల గురించి అందరికీ తెలుసు. మన దేశ భద్రత, ప్రజల రక్షణ కోసం ఉపగ్రహాలతో నిత్యం నిఘా పెట్టాలి. 7 వేల కిలోమీటర్ల మేర ఉన్న సముద్ర తీర ప్రాంతాలను పర్యవేక్షించాలి. మన ఉత్తర భాగాన్నంతా నిరంతరం పరిశీలించాలి. ఉపగ్రహాలు, డ్రోన్ల సాయం లేకుండా దాన్ని సాధించలేం' అని నారాయణన్ అన్నారు.

# సమాచార హక్కు కమిషనర్లుగా నలుగురు

- పీవీ శ్రీనివాస్, అయోధ్యరెడ్డి, భూపాల్, పర్వీన్‌ల నియామకం
- మూడేళ్ల పాటు పదవుల్లో.. హరిప్రసాద్, కేఎల్ఎన్, వైష్ణవికి నో
- రాములు స్థానంలో భూపాల్‌కు చాన్స్
- గవర్నర్‌తో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ.. ఆ వెంటనే ఉత్తర్వుల విడుదల



**హైదరాబాద్, మే 12:** వివిధ రంగాలకు సంబంధించిన నలుగురిని రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్ల(ఎసఐసీ)గా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నియమించారు. జర్నలిస్టులు పీవీ శ్రీనివాసరావు, బోరెడ్డి అయోధ్యరెడ్డి, న్యాయవాదులు దేశాల భూపాల్, మొహిసినా పర్వీన్‌లను ఎస్ఐసీలుగా నియమించేందుకు సోమవారం ఆమోదముద్ర వేశా రు. ఆ వెంటనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు కమిషనర్ల నియామక ఉత్తర్వులను జారీచేశారు. పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి మూడేళ్ల పాటు లేదా వయసు 65 ఏళ్లు నిండే వరకు వారు రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్లుగా కొనసాగుతారు. ఇప్పటికే రాష్ట్ర సమాచార హక్కు ప్రధాన కమిషనర్‌గా ఐఎఫఎస్ అధికారి చంద్రశేఖర్‌రెడ్డిని నియమించిన విషయం తెలిసిందే. ఆర్‌టీఐ రాష్ట్ర కమిషనర్లుగా ఏడుగురిని నియమించాలని ప్రభు త్వం మొదట్లో నిర్ణయించింది. పీవీ శ్రీనివాసరావు, కప్పర హరిప్రసాద్, వైష్ణవి, కేఎల్ఎన్ ప్రసాద్, బోరెడ్డి అయోధ్యరెడ్డి, రాములు, మొహిసినా పర్వీన్.. ఇలా ఏడుగురి పేర్లను ప్రతిపాదిస్తూ గరవ్నర్ జిష్ణుదేవ్ వర్మకు ఫైలును పంపించింది. ఇందులో కొంత మందిపై గవర్నర్‌కు ఫిర్యాదులు రావడంతో.. ప్రభు త్వం నలుగురి పేర్లను ఖరారు చేసింది. ముగ్గురిని గవర్నర్ తిర్కరించగా.. ఒకరి స్థానంలో మరొకరికి అవకాశం కల్పించారు. కప్పర హరిప్రసాద్ తన దరఖాస్తులో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టీపీసీసీ) ప్రచార కార్యదర్శి అని పేర్కొనడంతో ఆయనను తిరస్కరించినట్లు తెలిసింది. సాధారణంగా న్యాయశాస్త్రం, శాస్త్ర సాంకేతికం, సామాజిక సేవ, జర్నలిజం, మేనేజ్‌మెంట్ వంటి రంగాల్లో నిష్ణాతులను ఆర్‌టీఐ రాష్ట్ర కమిషనర్లుగా నియమిస్తారు. కప్పర హరిప్రసాద్ తాను కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి అని పేర్కొనడంతో.. పార్టీ అనుబంధ వ్యక్తిగా భావించి, ఆయన పేరును తిరస్కరించినట్లు సమాచారం. వైష్ణవికి సామాజిక సేవానేపథ్యం లేనందున తిరస్కరించారు. కేఎల్ఎన్ ప్రసాద్ కోదాడలో ఎన్నికల్లో పోటీ చేశారని, అందుకే తిరస్కరించారని రాజ్‌భవన్ వర్గాల ద్వారా తెలిసింది. న్యాయవాది రాములు పేరు పరిశీలనకు వచ్చినా.. ఆయన స్థానంలో మరో న్యాయవాది, కొడంగల్‌కు చెందిన దేశాల భూపాల్‌కు అవకాశం కల్పించారు. ఇలా ముగ్గురి పేర్లను రాజ్‌భవన్ తిరస్కరించగా.. రాములు స్థానంలో భూపాల్‌కు అవకాశమిచ్చింది. వాస్తవానికి ఆర్‌టీఐ కమిషనర్ల నియామకానికి సంబంధించిన ఫైలును పక్షం రోజుల కిందటే ప్రభు త్వం రాజ్‌భవన్‌కు పంపించింది. ఫిర్యాదుల నేపథ్యం లో నియామకాల్లో ఆలస్యం జరిగింది. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి రాజ్‌భవన్‌కు వెళ్లి గవర్నర్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా దేశంలోని యుద్ధ వాతావరణ నేపథ్యంలో రాష్ట్రంలో శాంతి భద్రత పరిస్థితిని గవర్నర్‌కు వివరించారు. ఇదే సందర్భంలో ఆర్‌టీఐ కమిషనర్ల గురించి చర్చించారు. సీఎం రేవంత్‌రెడ్డి వివరణ ఇచ్చిన కొంత సేపటికే.. ఆర్‌టీఐ కమిషనర్ల నియామక ఉత్తర్వులు వెలువడ్డాయి.

## యుద్ధం అంటే.. బాలీవుడ్ సినిమా కాదు

- దౌత్యానికే మొదటి ప్రాధాన్యం ఇవ్వాలి
- ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ నరవణె వ్యాఖ్యలు



పుణె, మే 12: భారత్, పాక్ మధ్య జరిగిన కాల్పుల విరమణ ఒప్పందంపై ప్రశ్నలు వస్తున్న నేపథ్యంలో భారత ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ మనోజ్ నరవణె కీలక వ్యాఖ్యలు చేశారు. యుద్ధం అనేది రొమాంటిక్ లేదా బాలీవుడ్ సినిమా కాదన్నారు. పిల్లలతో సహా ప్రియమైన వారిని కోల్పోవాల్సి వస్తుందని, ఆ ఆవేదన తరతరాలు వెంటాడుతుందన్నారు. దౌత్యానికే మొదటి ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. మహారాష్ట్రలోని పుణెలో ఆదివారం జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న నరవణె కాల్పుల విరమణ ఒప్పందంపై మాట్లాడారు. 'నాకు ఆదేశాలు వస్తే.. తప్పకుండా యుద్ధానికి వెళ్తా. కానీ, దౌత్యమార్గమే నా ప్రథమ ప్రాధాన్యంగా ఉంటుంది' అని పేర్కొన్నారు. 'యుద్ధం లేదా హింస ఏదైనా చివరి అవకాశంగా మాత్రమే ఉండాలి. అందుకే మన ప్రధాని ఇది యుద్ధాల యుగం కాదని చెబుతుంటారు. బుద్ధి లేని వ్యక్తులు మనపై యుద్ధాన్ని బలవంతంగా రుద్దినప్పటికీ, మనం దాని కోసం ఉత్సాహంగా ఉండకూడదు' అని జనరల్ నరవణె అన్నారు.

## రైతులు కోర్టుల చుట్టూ తిరగాల్సిన పనిలేదు

### రెవెన్యూ ఆఫీసుల్లోనే సమస్యలకు పరిష్కారం: పొంగులేటి

**హైదరాబాద్, మే12:** రైతులు ఏ కోర్టు చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా రెవెన్యూ కార్యాలయాల్లోనే వారి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం దార్శనికతతో భూభారతి చట్టం తెచ్చిందన్నారు. భూ సమస్యల పరిష్కారానికి ఈ చట్టం సులువైన మార్గం అని చెప్పారు. భూభారతి చట్టం ప్రయోగాత్మకంగా అమలు చేసిన తొలి దశ నాలుగు మండలాలకు సంబంధించిన జిల్లాల కలెక్టర్లతో సోమవారం సచివాలయం నుంచి మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చిన ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి చొరవ తీసుకోవాలని నారాయణపేట, ఖమ్మం, కామారెడ్డి, ములుగు జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్ చేయాలని.. ఈ నెలాఖరు నాటికి పరిష్కారం చూపాలని సూచించారు. సోమవారం నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు తహసీల్దార్లకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. మరోవైపు.. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎప్పటికప్పుడు అర్హుల జాబితాలను ఆయా జిల్లాల ఇన్‌చార్జ్ మంత్రులకు పంపించి ఆమోదం తీసుకోవాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 47 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానం అందుబాటులో ఉందని మంత్రి పొంగులేటి తెలిపారు. వచ్చే నెల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఈ విధానం అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమల్లోకి తెస్తామన్నారు.

## సీనియారిటీ, సిన్సియారిటీ

# హార్డ్ వర్క్, చేసేవారికే పార్టీలో పదవులు

**ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్**

**పార్టీ పరిశీలకురాలు కూచన రవళి రెడ్డి, పొట్ల నాగేశ్వరరావు**

**పదవి వచ్చినవారు హీరో . రానివారు జీరో కాదు**

**పాత కొత్త కాంగ్రెస్ నేతలు అత్త, కోడళ్ళ వలె కలిసిపోవాలి**

**మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో సంస్థగత నిర్మాణ దరఖాస్తుల సభ నిర్వహణ**



**తొవ్వ, నెల్లికుదురు, మే 12**

కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న నేతలు సీనియారిటీ , సిన్సియారిటీ తోపాటు హార్డ్ వర్క్ చేసే వారికే పదవులు వస్తాయని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, పిసిసి పరిశీలకులు కూచన రవళి రెడ్డి, పొట్ల నాగేశ్వరరావులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అమూల్య గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ సంస్థ గత నిర్మాణం కోసం దరఖాస్తుల స్వీకరణ సభ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీలోనే ఉండి శ్రమించిన కార్యకర్తలకు ప్రాధాన్యం ఉంటుందన్నారు 65 సంవత్సరాలు దాటిన నేతలకు ఉద్వాసన తప్పదు అన్నారు. పార్టీలో కొత్తగా చేరిన వారు పదవులు రావడం లేదని అభద్రతాభావంలోకి వెళ్ళవద్దని భవిష్యత్తులో పార్టీ పదవులతో పాటు ప్రభుత్వ పదవులలో వారికి సంక్షిప్త స్థానం కల్పించడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తులన్నిటిని పరిశీలించి పారదర్శకంగా పదవులకు ఎంపిక గాంధీభవన్ లోనే చేయడం జరుగుతుందన్నారు. పాత కొత్త నేతలు నూతనంగా పెళ్లి చేసుకుని అత్తగారింటికి వచ్చిన కోడలు కలిసిపోయినట్లుగా అత్తా, కోడళ్ళ మాదిరిగా కలిసిపోవాలని చమత్కరించారు . పదవులకు ఎంపికలో ఎలాంటి పైరవీలు ప్రలోభాలకు తావు లేదన్నారు. అనంతరం మండల, బ్లాక్, గ్రామ శాఖ అధ్యక్షుల దరఖాస్తులను వారు స్వీకరించారు. కాగా మండల అధ్యక్ష పదవికి పోటాపోటీగా దరఖాస్తులు చేసుకున్నారు. అదేవిధంగా ప్రతి గ్రామం నుంచి పదికి ఎక్కువగానే దరఖాస్తులు చేసుకున్నారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదళ్ల యాదవ రెడ్డి, మాజీ బ్లాక్ అధ్యక్షులు నాయిని సత్యపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్, మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు, సీనియర్ నేతలు కాసం రంజిత్ రెడ్డి, వలబోజు వెంకటేశ్వర్లు, గోగుల మల్లయ్య యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్, మార్కెట్ కమిటీ పిఎసిఎస్ డైరెక్టర్లు, గ్రామాల ముఖ్య నేతలు తదితరులున్నారు.

## చీకటి ప్రభాకర్ గౌడ్ కుటుంబాన్ని

# అన్ని విధాలుగా ఆదుకుంటాం

**ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్,**

**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి**




**తొవ్వ, నెల్లికుదురు, మే 12**

మండలంలోని ఆలేరు గ్రామంలో తాటి చెట్టు పై నుంచి పడి మృతి చెందిన చీకటి ప్రభాకర్ గౌడ్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదళ్ల యాదవ రెడ్డిలు వేరువేరు ప్రకటనలో తెలిపారు. సోమవారం ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తను కోల్పోవడం దురదృష్టకరమన్నారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకునే విధంగా కృషి చేస్తానన్నారు. ఎక్స్ గ్రేషియా త్వరితగతినందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మృతదేహాన్ని సందర్శించిన వారిలో మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని సత్యపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ వలబోజు వెంకటేశ్వర్లు మండల అధికార ప్రతినిధి మట్టా వెంకటరెడ్డి, మండల కార్యదర్శి మంద రవి, నాయకులు ఉప్పలయ్య, జగన్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# భార్యాభర్తల గొడవ

**ఇద్దరు బావమర్దుల ప్రాణాలు తీసింది**

**అల్లూరి జిల్లాలో ఘోర హత్యాకాండ - ఒకరికి తీవ్ర గాయాలు**



**అల్లూరి జిల్లా, చింతపల్లి తొవ్వ న్యూస్ మే 12 :-**

అల్లూరి సీతారామరాజు జిల్లాలోని చింతపల్లి క్యాంపులో సోమవారం ఉదయం హింసాత్మక ఘటన చోటు చేసుకుంది. కుటుంబ కలహం క్షణాల్లోనే రక్తపాతానికి దారితీయడంతో ఇద్దరు బావమర్దులు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, చింతపల్లి క్యాంపులో నివసిస్తున్న గెన్ను ఇంట్లో కుటుంబ కలహం తలెత్తింది. అంతకుముందు బంధువుల అంత్యక్రియల నిమిత్తం కిముడు కృష్ణ, కిముడు రాజు అనే అన్నదమ్ములు అక్కడికి వచ్చారు. అనంతరం మద్యం సేవించిన వారు ఇంటికి తిరిగొచ్చిన సమయంలో గెన్ను తన భార్యతో ఘర్షణకు దిగాడు. ఈ దృశ్యాన్ని చూసిన కృష్ణ, రాజు 'అక్కను ఎందుకు కొడుతున్నావు?' అంటూ గెన్నును మందలించగా, ఆగ్రహించిన గెన్ను బరిసె తోల్లి ఇద్దరిపై తీవ్రంగా దాడి చేశాడు. దాడిలో కృష్ణ, రాజులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వారిని ఆపేందుకు ప్రయత్నించిన మరో వ్యక్తి రాజు తీవ్రంగా గాయపడ్డాడు. గాయాలపాలైన రాజును విశాఖపట్నం కేజీహెచ్‌కు తరలించారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గ్రామంలో విషాదం నెలకొంది.

# భారత సైనికులారా మేమంతా మీ వెంటే

**బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పరిపాటి వెంకటరెడ్డి**

**ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా భరసా కొవ్వొత్తుల ర్యాలీ**




**తొవ్వ, నెల్లికుదురు, మే 12**

ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి నుంచి స్థానిక తహసీల్దార్ కార్యాలయం వరకు బారాస మండల శాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ ఘటనలో మృతి చెందిన వీర జవాన్లకు మద్దతుగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యా సం రమేష్ పటేల్, జిల్లా నాయకులు నల్లని నవీన్ రావు తో కలిసి ఆయన మాట్లాడుతూ దేశం కోసం తమ ప్రాణాలను త్యాగం చేస్తున్న జవాన్ల మృతి చాలా బాధాకరమన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని కోరుకున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మృతి చెందిన జవాన్ల కుటుంబం ఒక్కంటికి కోటి రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించి అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో.. యూత్ డివిజన్ అధ్యక్షులు చిర్రయకాంతం గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి వెన్నకుల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు పులి రామచంద్రు, కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు రాగి పల్లి వెంకటేశ్వర్లు గౌడ్, బత్తిని అజయ్ గౌడ్, పట్టణ అధ్యక్షులు ఆదిరెడ్డి, యూత్ మండల నేత తుళ్ళ వివేక్, హెచ్ అశోక్, తదితరులున్నారు.

## బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**యాదాద్రి జిల్లా :రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: మే 12**

రామన్నపేట మండల కేంద్రంలో కురుమ సంఘం వారు బీరప్ప స్వామి కళ్యాణోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మరియు టిఆర్ఎస్ పార్టీ బోనగిరి పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జ్ క్యామ మల్లేష్ గారు హాజరు కావడం జరిగింది .బీరప్ప గుడి వద్ద దేవుని దర్శనం చేసుకొని బీరప్ప స్వామి ఆశీస్సులు రామన్నపేట పట్టణ ప్రజలపై ఉండాలని అందరూ సుభిక్షంగా ఉండాలని తెలియజేయడం జరిగింది. వీరికి దేవస్థానం కమిటీ కురుమ సంఘం వారు శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీపీ నీల దయాకర్, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, గొరిగే నరసింహ, వేమవరం సుధీర్ బాబు ,పున్న వెంకటేశం, ఎండి అమీర్ ,జిల్లా నాయకులు బద్దుల రమేష్, ఎస్.కె చాంద్, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ ,యువజన విభాగం మండల అధ్యక్షుడు బత్తుల వెంకటేశం, నాయకులు మిర్యాల మల్లేశం బొడ్డు అల్లయ్య, జాల అమరేందర్ రెడ్డి ,ఎండి అజాజ్, వంగాల యాదయ్య, నల్ల సైదులు, మేడి కృష్ణ ,ఎండి మోసబ్, కుక్కు సాయి, కొండగడప చింటూ, ఆముద శ్రీను, బెడిదే లింగస్వామి ,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మూలమలుపుల వద్ద రోడ్లకు ఇరువైపులా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించాలి

**సిపిఎం డిమాండ్**



**యాదాద్రి జిల్లా: వలిగొండ:తోవ్వ ప్రతినిధి: మే 12**

సంగెం గ్రామం నుండి పోచంపల్లి వెళ్లే రోడ్డు, చౌటుప్పల్,వర్కట్ పల్లి, భువనగిరి కి వెళ్లే మార్గంలో రోడ్లకు ఇరువైపులా భారీగా పెరిగి ప్రమాదాలకు కారణమవుతున్న చెట్ల కొమ్మలను తొలగించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. సోమవారం రోజున సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సంగెం నుండి పోచంపల్లికి వెళ్లే రోడ్డు మార్గంలో మూలమలూపులను పరిశీలించారు ఈ రోడ్డు మార్గాల్లో భారీగా చెట్ల కొమ్మలు పెరిగి ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని గతంలో అనేకమంది ప్రయాణికులు ఈ రోడ్డు మార్గం ద్వారా ప్రయాణించి గాయాలపాలయ్యారని ప్రజల ప్రాణాలు పోకముందే అధికారులు వెంటనే స్పందించి ప్రమాదకరంగా మారిన చెట్ల కొమ్మలను తొలగించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించాలని ప్రజలు ఇబ్బందులు పడకుండా తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శి భీమనబోయిన జంగయ్య, పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు సాయి రెడ్డి, పన్నాల పాండు రెడ్డి, చేగురి నరసింహ, గ్రామ మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు

# కన్నుల పండువగా లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం




**తొవ్వ, నర్సింహులపేట, మే 12**

మండల కేంద్రంలో అతి పురాతన దేవాలయంగా పేరుగాంచిన కపిలగిరి కొండపై వెలసిన శ్రీ యోగానంద లక్ష్మీ నారసింహ స్వామివారి కళ్యాణమహోత్సవం చెంచు లక్ష్మీ, ఆదిలక్ష్మి అమ్మవార్లతో అతి వైభవోపేతంగా జరిగింది. స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజు తొలుత ఆలయంలో విగ్రహాలను అర్చకులు రామాయణం దినేష్ ఆచార్యులు,సముద్రాల నరసింహాచార్యులు,రామాయణం పవన్ కుమారచార్యులు,బ్రహ్మ,శేష శ్రీనివాస చార్యులు,గోవర్దనము కార్తిక్ కుమార ఆచార్యుల ఆధ్వర్యంలో అగ్నిప్రతిష్ఠ,వేదవిన్నపం,చతస్థావర్చనము, అర్చన, కుంభారాదన, మూల మంత్రహోవచనాలు, మంత్ర హోమం, ధ్వజారోహన పూజలు ప్రారంభించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు నాయిని గౌతమ్ రెడ్డి,యోగానంద లక్ష్మీ నరసింహస్వామి సేవా సమితి ఆధ్వర్యంలో ఎదురుకోలు నిర్వహించి, ఆలయ ప్రాంగణంలో ఉన్న మండపంలో స్వామివారు ఆది లక్ష్మీ, చెంచు లక్ష్మీ అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు పూజలు నిర్వహించి మేళతాళాల నడుమ పూలతో అలంకరించి,కల్యాణ మండపంపైకి తీసుకువచ్చి కల్యాణ తంతు కార్యక్రమం ప్రారంభించారు. అభిజిత్ లగ్నంలో ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి అమ్మవార్లతో లక్ష్మీ నారసింహ స్వామికి పాణిగ్రహణం (జీలకర్ర బెల్లం) కార్యక్రమం నిర్వహించారు. శాస్త్రోక్తంగా మాంగళ్య ధారణ చేశారు. అనంతరం వచ్చినటువంటి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అన్న ప్రసాద వినియోగం గావించారు. ఈ సందర్భంగా నిర్వహణ కమిటీ అధ్యక్షులు నాయిని గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ బుధవారం (బండ్ల తిరుగుట) కార్యక్రమం ఉంటుందని భక్తులందరూ అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని ఆయన కోరారు. కళ్యాణం తిలకించడానికి వచ్చిన భక్తులందరికి చౌడవరపు సంతోష్ -సౌజన్య దంపతులు చల్లటి మినరల్ వాటర్ (మంచినీరు) అందజేశారు. శంఖుదార, చక్రదార, సహస్ర దార ఇమ్మడి మధుసుదన్ -రాణి, కృప శ్రీ -రమేష్, పుస్తె మెట్టెలు మరియు బట్టలు చెన్నూరి శంకర్ రెడ్డి -ప్రమీల లు అందించారు. పట్టు వస్త్రాలు గౌతమ్ బాబు, నాయిని హరీష్ రెడ్డి - గీత, ఇమ్మడి శంకర్ రావు -భాగ్యలక్ష్మి, ఇమ్మడి శ్రీనివాస్-ప్రసన్న, ఇమ్మడి సునీత, భవానీ, ఇమ్మడి మధు-వాణి, చెన్నూరు శంకర్ రెడ్డి-ప్రమిళ లు అందజేశారు. స్వామి వారికి భక్తులు ఇమ్మడి శంకర్ రావు-భాగ్యలక్ష్మి వారి కుమారులు కలిసి వాహనం మరియు గొడుగు అందజేశారు. ఈ కార్యక్రమంలోపడమటిగూడెం వీరూ నాయక్,యోగానంద లక్ష్మీనారసింహ స్వామి సేవా సమితి సభ్యులు కిషోర్ కుమార్, బండి రమేష్ , పట్నూరి ప్రేమ్ కుమార్, ఇమ్మడి నవేష్ కుమార్, మంచినీళ్ల యాకూబ్ రెడ్డి, దాసరోజు శేషు కుమార్, ఎరనాగి సంతోష్, కొండ్రెడ్డి కరుణాకర్ రెడ్డి, సమ్మెట ప్రభాకర్, అనుమాండ్ల వెంకట్ రెడ్డి, శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ ఛైర్మెన్ బొల్లం రమేష్ బాబు-కళావతి దంపతులు తదితరులు పాల్గొన్నారు.




# ఈ కాలయంత్రం ప్రయాణం ఏ కాలానికో?



బాలకృష్ణ 'ఆదిత్య 369' ఇటీవలే రీరిలీజై.. థియేటర్లలో ఓ రేంజ్‌లో సందడి చేసింది. దేశంలోనే తొలి టైమ్ ట్రావెల్ మూవీగా చరిత్ర సృష్టించిన సినిమా 'ఆదిత్య 369'. అందుకే.. ఈ సినిమా అంటే ప్రేక్షకులకు ఓ ప్రత్యేకమైన అభిమానం. దీనికి సీక్వెల్‌గా 'ఆదిత్య 999' ఉంటుందని కొన్నేళ్లుగా వార్తలు వినిపిస్తూనే ఉన్నాయి. హీరో బాలకృష్ణ, దర్శకుడు సింగీతం శ్రీనివాసరావులు కూడా పలు సందర్భాల్లో 'ఆదిత్య 999' గురించి ప్రస్తావిస్తూ వచ్చారు. అయితే.. అది కార్యరూపం మాత్రం దాల్చలేదు. దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు వయసును దృష్టిలో పెట్టుకొని.. ఓ దశలో ఆ సినిమాను బాలకృష్ణే డైరెక్ట్ చేయాలని భావించారు. ఈ సినిమా ద్వారానే తన తనయుడు మోక్షజ్ఞను టాలీవుడ్‌కి పరిచయం చేయాలని కూడా ఆయన అనుకున్నారు. కానీ బాలయ్యకున్న కమిట్‌మెంట్లు, బిజీ షెడ్యూల్స్ వల్ల.. 'ఆదిత్య 999' ఓ టిపిక్‌గానే మిగిలిపోయింది. అయితే.. ఎట్టకేలకు ఆ కథ సెల్యులాయిడ్ మీదుకు వెళ్లే సమయం ఆసన్నమైనట్టు తెలుస్తున్నది. 'ఆదిత్య 999' బాధ్యతను దర్శకుడు క్రిష్ జాగర్లమూడికి అప్పగించారట నందమూరి బాలకృష్ణ. ఆర్కా మీడియా పతాకంపై ఈ సినిమా రూపొందనున్నట్టు తెలుస్తున్నది. ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్‌లో ప్రస్తుతం క్రిష్ బిజీగా ఉన్నారట. సాయిమాధవ్ బుర్రా ఈ సినిమాకు సంభాషణలు అందించనున్నట్టు వినికిడి. మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. బాలయ్య నట వారసుడు మోక్షజ్ఞ తెరంగేట్రం కూడా ఈ సినిమాతోనే ఉంటుందట. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలో వెలువడనుంది.

## నాగార్జున్‌తో ఊరమాస్ సాంగ్ చేసిన పూజా హెగ్డె

ఒకప్పుడు టాలీవుడ్ టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన పూజా హెగ్డే ఆ తర్వాత డల్ అయింది. వరుస పరాజయాలతో ఆమెకి అవకాశాలే కరువయ్యాయి. స్టార్ హీరోలతో కలిసి పని చేసిన పూజా హెగ్డే ఇప్పుడు చిన్న హీరోలతో కూడా పని చేసేందుకు సిద్ధమైనట్టు తెలుస్తుంది. అయితే పూజా హెగ్డేకి ఇప్పుడు తెలుగులో పెద్దగా అవకాశాలు లేవు. తమిళంలో మాత్రం రెండు సినిమాలు చేస్తుంది. అవి రెండూ భారీ మూవీస్ కావడం విశేషం. సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా రూపొందుతున్న కూలీలో స్పెషల్ సాంగ్ కూడా చేయబోతున్నట్టు టాక్ వినిపిస్తుంది. ఈ సినిమాలు పూజా హెగ్డేకి ఎంత వరకు ప్లస్ అవుతాయా అని అభిమానులు చర్చించుకుంటున్నారు. పూజా హెగ్డే తెలుగులో ప్రభాస్, ఎన్టీఆర్, మహేష్ బాబు, అల్లు అర్జున్, రామ్ చరణ్, నాగచైతన్య, అఖిల్, వరుణ్ తేజ్ వంటి హీరోలతో నటించింది. క్రేజ్ ఉన్న సమయంలో రెచ్చిపోయింది. రెమ్యునరేషన్ కూడా భారీగానే పెంచేసింది. వచ్చిన అవకాశాలని దేనిని వదులుకోలేదు. అయితే ఇందులో కొన్ని దెబ్బ కొట్టడంతో పూజా ఇప్పుడు రూట్ మార్చింది. కంటెంట్ ఉన్న సినిమాలు, బలమైన పాత్రలే చేయాలని అనుకుంటుందట. ఇప్పుడు కోలీవుడ్‌లో పూజా నటిస్తున్న విజయ్..జన నాయగన్, సూర్య..రెట్రో.. చిత్రాలు కూడా అలాంటివే అని తెలుస్తుంది. అయితే క్రేజ్ ఉన్న సమయంలోనే పూజా హెగ్డే రంగస్థలంలో జిగేల్ రాణి అనే స్పెషల్ సాంగ్‌కి చిందులేసింది. ఆ పాట థియేటర్లని ఊపేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు దాన్ని మించి..కూలీలో ఐటెమ్ సాంగ్ ఉంటుందట. అందులో కింగ్ నాగార్జునతో ఈ అమ్మడు ఆడిపాడనుందని అంటున్నారు. ఊరమాస్‌గా ఈ పాట ఉండనున్నట్టు తెలుస్తుండగా, ఇందులో నాగ్‌తో కలిసి పార్టీలో తెగ రచ్చ చేయనుందట. ఇందులో పూజా లుక్ కూడా అదిరిపోయేలా ఉంటుందని అంటున్నారు. కాగా, రజనీకాంత్ కూలీలో నాగార్జున కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. నెగటివ్ షేడ్ ఉన్న రోల్ అని సమాచారం. ఇదిలా ఉంటే ఇప్పటికే నాగ్ తనయులు నాగచైతన్యతో ఒక లైలా కోసం, అఖిల్‌తో మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ చిత్రాల్లో నటించిన పూజా హెగ్డే ఇప్పుడు నాగార్జునతో చిందులేయడం హాట్ టాపిక్‌గా మారింది.



## అందంతో కట్టిపడేస్తున్న రెబామోనికా

రెబా మోనికా జాన్ ఒక భారతీయ నటి, మోడల్, ఆమె తమిళ, మలయాళ చిత్రాలలో ప్రముఖంగా పని చేస్తుంది మరియు కొన్ని తెలుగు మరియు కన్నడ చిత్రాలలో పని చేసింది. తాజా సోషల్ మీడియా ఈ కోమలి షేర్ చేసిన తెగ వైరల్ అవుతున్నాయి. మీరు కూడా వీటిపై ఓ లుక్ వెయ్యండి. 4 ఫిబ్రవరి 1994న కర్ణాటక రాజధాని బెంగుళూరులో ఓ మలయాళీ కుటుంబంలో జన్మించింది వయ్యారి భామ రెబ మోనికా జాన్. ఈ ముద్దుగుమ్మ తండ్రి పేరు జాన్, ఈమె తల్లి పేరు మినీ జాన్. ఈ బ్యూటీ కుటుంబం క్రైస్తవ మతానికి చెందినవారు. కర్ణాటక రాజధాని బెంగళూరులో సేక్రేడ్ హార్ట్ గర్ల్స్ హై స్కూల్ లో పాఠశాల విద్యను పూర్తి చేసింది ఈ భామ. బెంగళూరులోని క్రైస్ట్ యూనివర్సిటీ నుంచి కెమిస్ట్రీలో మాస్టర్స్ డిగ్రీ పట్టా పొందింది ఈ అందాల తార రెబ. 2022లో క్రైస్తవ సంప్రదాయంలో కుటుంబీకులు, బంధుమిత్రుల మధ్య జోమోన్ జోసెఫ్ అనే వ్యక్తిని వివాహం చేసుకుంది. ఈ వయ్యారి సినిమాలకు ముందు కొన్ని ప్రకటనలలో కనిపించింది. అందులో ధాత్రి హెయిర్ ఆయిల్ ప్రకటన చాల ప్రముఖమైనది. 2016లో జాకోబింటే స్వర్గరాజ్యం అనే మలయాళీ ఫ్యామిలీ డ్రామాతో సినీరంగ ప్రవేశం చేసింది. తర్వాత మలయాళీ, తమిళ చిత్రాల్లో కనిపించింది. 2023లో శ్రీవిష్ణుకి జోడిగా కామెడీ డ్రామా చిత్రం సామజవరగమన చిత్రంతో తెలుగు చలనచిత్ర అరంగేట్రం చేసింది రెబ జాన్. ఈ నెల 29న విడుదల కానున్న తెలుగు కామెడీ ఎంటర్టైనర్ మ్యాడ్ స్క్వేర్ సినిమా ఓ స్పెషల్ సాంగ్ లో కనిపించనున్న ఈ ముద్దుగుమ్మ. ఇప్పటికి విడుదలైన ఈ పాట లిరికల్ వీడియోకి ప్రేక్షకుల్లో మంచి రెస్పాన్స్ వచ్చింది.

## కమల్, అజిత్‌ను ఫాలో అవుతున్న నయన్

ఒకప్పుడు నటీనటులకు తమకు పెద్దవారు ఇచ్చే బిరుదులను ఆదరంగా స్వీకరించి, గొప్పగా చెప్పుకునే వారు. ఆ తర్వాత అభిమానులు ప్రేమతో ఇచ్చే బిరుదులనూ స్వీకరించడం మొదలు పెట్టారు. కొందరైతే దర్శక నిర్మాతలకు సూచన చేసి మరీ బిరుదులను పొందిన వారూ ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం సినిమా రంగంలో సేవ చేసిన వారికి గుర్తింపుగా పద్మశ్రీ పురస్కారాలను ప్రకటిస్తూ ఉంటుంది. అయితే అది బిరుదు కాదనే విషయాన్ని స్పష్టం చేస్తుంది. సినిమా టైటిల్స్ కార్డుల్లో పేరు ముందు పద్మశ్రీ అనే పదాన్ని బిరుదులా ఉపయోగించడం నిషిద్ధం. కావాలనుకుంటే సదరు వ్యక్తి 'పద్మశ్రీ పురస్కార గ్రహీత' అని పేరు ముందు వేసుకోవచ్చు. అయితే... ప్రభుత్వం ఇచ్చే పద్మ పురస్కారాల కంటే... స్టార్ హీరోలకు, హీరోయిన్లకు, దర్శకులకు అభిమానులు, సినిమా ఇండస్ట్రీ వాళ్ళు ఇచ్చే బిరుదులంటే భలే ఇష్టం. ఎలాంటి సంకోచం లేకుండా ఆ బిరుదులను సినిమా టైటిల్స్ కార్డుల్లోనూ, మీడియాకు ఇచ్చే ప్రెస్ నోట్స్ లోనూ వాడేసుకుంటారు. ఇటీవల ఇలాంటి బిరుదల పట్ల, అభిమానులు తమ పేర్ల ముందు చేర్చుతున్న విశేషణాల పట్ల కొందరు నటీనటులు విముఖత వ్యక్తం చేస్తున్నారు. తమను పేరుతో సంభోదిస్తే చాలని, ప్రత్యేకమైన బిరుదలను పెట్టవద్దని బహిరంగంగా అభిమానులను వేడుకుంటున్నారు. ప్రముఖ నటుడు, దర్శక నిర్మాత కమల్ హాసన్‌ను కొంతకాలంగా ఉళగనాయకన్ అనే పేరుతో సంభోదిస్తున్నారు. అయితే... తనకు అలాంటి బిరుదులు తగిలించుకోవడం ఇష్టం లేదని కమల్ హాసన్ ఇటీవల స్పష్టం చేశారు. అలానే తమిళ స్టార్ హీరో అజిత్‌ను ఫ్యాన్స్ ప్రేమతో 'తల' అని పిలుస్తుంటారు. అజిత్ కూడా ఇటీవల అభిమానులకు ఓ ఓపెన్ లెటర్ రాసి... అతను అజిత్ అని పిలిస్తే చాలని అన్నారు. ఇప్పుడు అదే బాటలో లేడీ సూపర్ స్టార్ నయనతార కూడా నడుస్తోంది. గత కొంతకాలంగా సౌతిండియన్ సూపర్ స్టార్ అనే పేరును నయన్ కు విశేషణంగా తగిలించారు. ఆమె ఇటీవల ఉత్తరాదిలోకీ అడుగుపెట్టి, అక్కడా 'జవాన్' సినిమాతో తన సత్తాను చాటింది. దాంతో ఉత్తరాది వారు సైతం నయన్ ను 'లేడీ సూపర్ స్టార్' అనడం మొదలైంది. అయితే... తన పేరు ముందు ఇలాంటివేవీ ఇక మీద పెట్టవద్దని నయనతార ఓ బహిరంగ లేఖను విడుదల చేసింది. నయన్ అనే పేరే తన మనసుకు ఎంతో దగ్గరగా ఉంటుందని, అందువల్ల అదే పేరుతో తనను సంభోదించమని ఆమె కోరింది. "రేపు ఎలా ఉంటుందో మనకు తెలియదు. కానీ అభిమానుల ప్రేమ నాకు ఎప్పుడూ ఉంటుందని భావిస్తున్నాను. వారికి వినోదం పంచడానికి నేను ఎల్లప్పుడూ కష్టపడుతూనే ఉంటాను. సినిమా అనేది మనందరినీ కలిపింది. దానిని అందరం కలిసి ఆస్వాదిద్దాం' అని నయన్ ఆ లేఖలో పేర్కొంది.



Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :

8328649322, 9398236146.



# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

మంగళవారం 13 మే 2025 పేజీలు 2



## ఎంపీ ఈటల ఇంటి వద్ద ఉద్రిక్తత

### పలువురు నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**మేడ్చల్ ప్రతినిధి, హైదరాబాద్, మే 12:** మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఇంటి వద్ద సోమవారం ఉదయం తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. రెండు రోజుల క్రితం బాచుపల్లిలో సీఎంపై ఈటల చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం ఆయన ఇంటి ముట్టడికి యూత్ కాంగ్రెస్ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో తెల్లవారుజామునే బీజేపీ, బీజేవైఎం శ్రేణులు పెద్దఎత్తున మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా పూడూరు పరిధి ఓఆర్ఆర్ పక్కన ఉన్న ఈటల ఇంటి వద్దకు చేరుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# రేషన్ కార్డులు ఇచ్చేదెప్పుడు?

- సంక్రాంతికే ఇస్తామన్న మంత్రి ఉత్తమ్
- ఆరు నెలలు గడుస్తున్నా అర్హులకు అందని కార్డులు
- జిల్లాలో 15వేల పై చిలుకు దరఖాస్తులు
- కార్డులు లేక ప్రభుత్వ పథకాలకు దూరం



**మంచిర్యాల, మే 12:** కొత్త రేషన్ కార్డుల జారీకి మోక్షం లభించడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 18 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు కొత్త కార్డులను జారీ చేయడం లేదు. దీంతో పేద, మధ్య తరగతి ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం అవుతున్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం తెలంగాణలో లక్షలాది మంది ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. చాలా ఏళ్లుగా రాష్ట్రంలో రేషన్ కార్డులు మంజూరు చేయడం లేదు. దీంతో కుటుంబాలు వేరుపడిన వారితో పాటు కొత్తగా వివాహం చేసుకున్న వారు రేషన్ కార్డులు ఎప్పుడెప్పుడు జారీ చేస్తారా అని ఎదురు చూస్తున్నా రు. రాష్ట్రంలో అమలయ్యే చాలా ప్రభుత్వ పథకాలకు రేషన్‌కార్డు లింక్ ఉండటంతో ఆశావహులు వీటి కోసం నిరీక్షిస్తున్నారు. ఈ తరుణంలో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కార్డుల జారీపై కీలక ప్రకటన చేశారు. డిసెంబరులో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ... అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇస్తామని అన్నారు. త్వరలో ఈ ప్రక్రియ ప్రారంభం అవుతుందని, సంక్రాంతి పండుగ నుంచి రేషన్ కార్డుల మంజూరు మొదలవుతుందని ప్రకటించారు. కొత్తరేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు సన్న బియ్యం కూడా అర్హులకు అందిస్తామని అసెంబ్లీ వేదికగా మంత్రి ఉత్తమ్ ప్రకటించడంతో ప్రజల్లో ఆశలు చిగురించాయి.

**రేషన్ కార్డుల జారీకి కాంగ్రెస్ హామీ...**

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత తొలుత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం 2018 వరకు రేషన్ కార్డులను జారీ చేసింది. 2018 డిసెంబరులో జరిగిన ముందస్తు అసెంబ్లీ ఎన్నికల అనంతరం మళ్లీ అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ రేషన్ కార్డుల జారీ ప్రక్రియను నిలిపివేసింది. ఆ తర్వాత అనేకమంది దరఖాస్తులు చేసుకోగా, వాటిని 2022 సంవత్సరంలో పరిశీలించి, అందులో అర్హులైన వారికి కొత్త కార్డులను జారీ చేశారు. ఆ తరువాత వెబ్‌సైట్‌ను మూసివేసిన ప్రభుత్వం మళ్లీ రేషన్ కార్డులు ఇవ్వలేదు. 2023 నవంబరులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తాము అధికారంలోకి వస్తే రేషన్ కార్డులు జారీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రజలకు హామీ ఇచ్చింది. అనుకున్న విధంగానే రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టింది. ఆరు గ్యారంటీ పథకాలతో పాటు కొత్తరేషన్ కార్డులను జారీ చేస్తామని ప్రకటించారు. మొదట 2023 డిసెంబరు 9వ తేదీ నుంచి ఆరు గ్యారంటీల్లో భాగంగా మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, చేయూత పథకంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.5 లక్షల నుంచి 10 లక్షలకు ఉచితంగా వైద్య చికిత్సలు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. పలు పథకాలను అమలు చేసేందుకు 2023 డిసెంబరు 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు నిర్వహించిన ప్రజాపాలన గ్రామ, వార్డుసభల్లో ఐదు గ్యారంటీ పథకాలు వర్తింపజేసేందుకు స్వీకరించిన దరఖాస్తులతో పాటు, కొత్తరేషన్ కార్డుల కోసం కూడా అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. దరఖాస్తు ప్రక్రియలో భాగంగా మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు 2,500 రూపాయలు, 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ పథకం, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు, తెలంగాణ ఉద్యమ కారులకు 250 గజాల స్థలంతో పాటు ఇళ్లు మంజూరు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా, చేయూత కింద కొత్తగా పింఛన్ మంజూరు కోసం ప్రజాపాలన దరఖాస్తు ఫారాన్ని రూపొందించారు. కోరిన విధంగా దరఖాస్తులను పూరించిన ఆశావహులు వాటిని అధికారులకు అందజేశారు.

# చార్మినార్ వద్ద సుందరీమణులు హెరిటేజ్ వాక్...



**హైదరాబాద్,మే 12:**

మిస్ వరల్డ్–2025 పోటీదారులు మంగళవారం హైదరాబాద్ నగరంలోని పలు దర్శనీయ ప్రాంతాలను సందర్శించనున్నారు. ప్రపంచ ప్రఖ్యాత చార్మినార్ వద్ద హెరిటేజ్ వాకింగ్ నిర్వహిస్తారు. దాదాపు నాలుగు ప్రత్యేక బస్సుల్లో చార్మినార్ వద్దకు చేరుకునే 109 దేశాల సుందరీమణులకు పాత బస్తీలో పాపులర్ అయిన మార్ఫా వాయిద్యాలతో స్వాగతం పలుకుతారు. చార్మినార్ వద్ద ప్రత్యేకంగా ఫోటో షూట్ నిర్వహిస్తారు. అనంతరం చార్మినార్ సమీపంలోని చుడీ బజారులో ఎంపిక చేసిన తొమ్మిది దుకాణాల్లో వివిధ రకాల గాజులు, ముత్యాల హారాలు తదితర అలంకరణ వస్తువుల షాపింగ్ చేస్తారు. అలాగే హైదరాబాద్ బ్యాంగిల్స్, ముజీబ్ బ్యాంగిల్స్, కన్హయ్యలాల్, మోతిలాల్ కర్వా, గోకుల్ దాస్ జరీవాల, కెఆర్ కాసత్, జాజు పెరల్స్ ఏహెచ్ జరీవాల, అఫ్జల్ మియా కర్చోబే వాలే దుకాణాల్లో షాపింగ్ చేస్తారు. గాజులు తయారు చేసే విధానాన్ని స్వయంగా పరిశీలిస్తారు. అనంతరం సుప్రసిద్ధ చౌహన్లా ప్యాలెస్‌లో ఏర్పాటు చేసే విందుకు హాజరవుతారు. కాగా మిస్ వరల్డ్ కాంటేస్టర్లకు మెహంది వేసేందుకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. అదే విధంగా నిజామి సాంప్రదాయ దుస్తులను కూడా ధరించడానికి ఏర్పాట్లు చేశారు. దీంతోపాటు రాష్ట్రంలో వివిధ పర్యాటక ప్రాంతాల విశిష్టతను తెలిపే సినిమాలను ప్రదర్శిస్తారు. చౌమల్లా ప్యాలెస్‌లో వెల్‌కమ్ డిన్నర్ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో చార్మినార్ జోన్ పరిధిలోని ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను మళ్లించనున్నారు.

**బుధవారం ఓరుగల్లు పర్యటనకు..**

మిస్‌వరల్డ్ పోటీదారులు బుధవారం ఓరుగల్లు పర్యటనకు రానున్నారు. ఇందుకోసం పర్యాటక శాఖ విస్తృతంగా ఏర్పాట్లు చేస్తోంది. తొలుత 35 మందితో కూడిన అందాల భామల బృందం వేయిస్తంభాల ఆలయ నిర్మాణం, శిల్ప వైభవాన్ని, వరంగల్ కోటలో కాకతీయుల కీర్తి తోరణంతో పాటు శిల్పసంపదను పరిశీలిస్తుంది. కాగా, 22 మంది అందగత్తెలతో కూడిన మరో బృందం హైదరాబాద్ నుంచి నేరుగా ములుగు జిల్లాలోని రామప్ప ఆలయానికి చేరుకుని.. అక్కడి శిల్ప సౌందర్యాన్ని పరిశీలిస్తారు. పేరిణి నృత్య ప్రదర్శనను తిలకిస్తారు. రాత్రి హరిత కాటేజీల్లో డిన్నర్ పూర్తి చేసుకుని హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమవుతారు.

## సాయిబాబా ఆలయంలో పౌర్ణమి ప్రత్యేక పూజలు



**చొప్పదండి, మే12 :**
చొప్పదండిలోని సాయిబాబా ఆలయంలో పౌర్ణమి సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 6.30 గంటలకు అభిషేకం, 10 గంటలకు పూజ కార్యక్రమం, పల్లకి సేవ, 12 గంటలకు మధ్యాహ్న హారతి, ఒంటిగంటకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ కమిటీ చైర్మన్ గుర్రం హనుమంత రెడ్డి, కోశాధికారి దండే లింగన్న, సంయుక్త కార్యదర్శి దూస రాము, కార్యవర్గ సభ్యులు కొత్తపెల్లి లక్ష్మణ్ బాబు, కొత్తపల్లి శ్రీనివాస్, గుర్రం రవీందర్ రెడ్డి, సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ నర్సుగా కె. జ్యోతిరెడ్డి

**- నర్సుల దినోత్సవం సందర్భంగా సన్మానం**

**రామగిరి, మే 12 :** అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా రామగుండం-3 ఏరియా డిస్పెన్సరీలో సేవలందిస్తున్న సీనియర్ స్టాఫ్ నర్సు కె.జ్యోతిరెడ్డిని ఉత్తమ నర్సుగా గుర్తించి సన్మానించారు. సోమవారం స్థానిక డిస్పెన్సరీలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ జి.ఎం. నరేంద్ర సుధాకర రావు ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతిరెడ్డినీ చాలువాతో సత్కరించి, ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరోగ్యరంగంలో నర్సుల పాత్ర కీలకమని, వారు అందించే సేవలు ప్రజారోగ్యంలో అపూర్వమైనవి అని అన్నారు. నర్సులు నిరంతర శ్రద్ధతో రోగులకు మెరుగైన సేవలందిస్తున్నారని, వారిని గుర్తించి సత్కరించడం సమాజ బాధ్యతగా పేర్కొన్నారు. కె.జ్యోతిరెడ్డి అనుభవంతో పాటు క్రమశిక్షణతో సేవలందిస్తున్న నర్సుగా డిస్పెన్సరీలో ఆదర్శంగా నిలుస్తున్నారని వైద్యశాఖ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో డిస్పెన్సరీ విభాగాధిపతి డా. వి. కళ్యాణ చక్రవర్తి, పర్సనల్ విభాగాధిపతి బి. సుదర్శనం, మెడికల్ ఆఫీసర్ డా. రామకృష్ణ, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## డ్రగ్స్ నిర్మూలన అందరి బాధ్యత

**కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి**

**కరీంనగర్ క్రైం,మే 12 :** డ్రగ్స్ నిర్మూలన అందరి బాధ్యత అని,డ్రగ్స్ మత్తులో జీవితం నాశనం అవుతుందని కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి అన్నారు.సోమవారం స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ లో సివిల్ ప్రొటెక్షన్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో డ్రగ్స్ వాడకాన్ని నిషేధిస్తూ డ్రగ్స్ నిర్మూలనలో భాగంగా సే నో టూ డ్రగ్స్ పోస్టర్‌ను కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి ఆవిష్కరించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల సమాజంలో యువశక్తి విచ్ఛిన్నం అవుతుందని,డ్రగ్స్ మత్తులో దాడులు నేరాలు పెరుగుతున్నాయన్నారు.డ్రగ్స్ నిర్మూలనకు ప్రతీ ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలన్నారు.డ్రగ్స్ వినియోగం వల్ల శరీరంలో శక్తి తగ్గి మంచి భవిష్యత్‌ను కోల్పోతారన్నారు.డ్రగ్స్‌కు అలవాటు పడిన వారి గురించి సమాచారం ఇవ్వాలని,వారికి కౌన్సెలింగ్ ఇచ్చి వారిలో మార్పునకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ ప్రొటెక్షన్ లీగల్ సెల్ సభ్యులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు,




## శ్రీ వేణుగోపాల్ స్వామి రథోత్సవంభక్తజనంతో పులకించిన కనగర్తి

**కొనరావుపేట.12 :**
మండల కేంద్రంలోని కనగర్తి గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి రథోత్సవం అత్యంత రమనీయంగా సాగింది వైశాఖ పౌర్ణమి సందర్భంగా స్వామివారిని పల్లకిలో తీసుకువెళ్లి రంగురంగుల పూలతో ముస్తాబు చేసిన రథం పై అసినులు చేశారు వివిధ గ్రామాల నుండి ఆశేషంగా తరలివచ్చిన భక్త జనవాహిని రథంపై ఉన్న స్వామివారిని దర్శించుకుని స్వామివారికి కుటుంబ సమేతంగా మొక్కులు మొక్కారు ప్రధాన ఆలయం నుండి పురవీధుల గుండా స్వామివారి రథన్ని లాగుతూ యువకుల



నృత్యాలతో భజనల సంకీర్తనలతో అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు.

## భారత సైనిక త్రివిధ దళాల క్షేమం కోసం ప్రత్యేక పూజలు



**జమ్మికుంట, మే12**
భారత సైనిక త్రివిద దళాలకు మద్దతుగా వారి క్షేమం కోసం జమ్మికుంట శివాలయంలో అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు.. భారత దేశంలో త్రివిధ దళాలకు క్షేమార్థం భగవంతుని అనుగ్రహం ఉండాలని సోమవారం పౌర్ణమి సందర్భంగా 108 లీటర్ల ఆవుపాలు, 108 కొబ్బరికాయలతో ఆలయ అర్చకులు మండలేముల వేణుగోపాల్ శర్మ ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది యుద్ధం కాదని ధర్మం కోసం దేశ గౌరవం కోసం పోరాటమని మన ఐక్యత మన దేశభక్తి ప్రపంచానికి తెలియజేయాలని అన్నారు పాకిస్తాన్ కు భారతదేశం ఏంటో స్పష్టంగా చెప్పే సమయం వచ్చిందని భారత్ ఏకమైతే ఎంత శక్తివంతమైందో చూపే సమయం ఇదని అందుకే మన త్రివిధ దళాల సైనికులకు శ్రీ విశ్వేశ్వర స్వామి వారి పరిపూర్ణమైన అనుగ్రహం కలిగి మరింత శక్తి యుక్తులను వారికి ప్రసాదించి ఉగ్రమూకులను తుద ముట్టించి భారతదేశం విజయపతానికి దూసుకెళ్లాలని ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని ఆ విశ్వేశ్వర స్వామిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంటకు చెందిన పుర ప్రముఖులు అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు, భవాని భజన మండలి, భక్తులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞానానికి భాండాగారాలు

**మాజీ కార్పొరేటర్ రమణారెడ్డి, ప్రజా సంఘాల నాయకులు వెంకట్ రెడ్డి, దుర్గం సూరయ్య, రైతు సంఘం మల్లన్న, బొంకూరు మధు, దుర్గం స్వామి లు**



**ఎన్టిపిసి, మే 12:**
గ్రంథాలయాలు విజ్ఞానానికి భాండాగారాలు అని మాజీ కార్పొరేటర్ రమణారెడ్డి, ప్రజాస్వామిక ఉద్యమకారులు పోరెడ్డి వెంకటరెడ్డి, దుర్గం మల్లయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ దుర్గం సూరయ్య, తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న , ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరు మధు, నేతకాని మహార్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు దుర్గం స్వామిలు అన్నారు. ఈ మేరకు సోమవారం రామగుండం మూడో డివిజన్ అన్నపూర్ణ కాలనీలో సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ నిర్వాహకులు మార్షల్ దుర్గం ప్రమీల - నగేష్ దంపతులు నిర్వహించిన భగవాన్ బుద్ధ జయంతి , సమతా గ్రంథాలయ ప్రారంభోత్సవం వేడుకల్లో వారు పాల్గొని భగవాన్ గౌతమ బుద్ధ, డాక్టర్ అంబేద్కర్ ల చిత్రపటాలకు పూలు వేసి బౌద్ధ ఉపాసకులతో కలిసి బుద్ధ వందనం చేశారు. అనంతరం దుర్గం నగేష్ దంపతులు వారి స్వగృహంలో ఏర్పాటు చేసిన సమత బాలల గ్రంథాలయంను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి భారత రాజ్యాంగ పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ దుర్గం ప్రమీల - నగేష్ దంపతులు భగవాన్ గౌతమ బుద్ధుని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ల ఆశయాలకు అనుగుణంగా పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో సమతా ఫౌండేషన్ ద్వారా తమ యొక్క జ్ఞానాన్ని తమ యొక్క సమయాన్ని తమ యొక్క సంపదను అన్నగారిన సమాజం కోసం కేటాయిస్తూ అందరూ జ్ఞానవంతులు కావాలని వారి ఇల్లునే లైబ్రరీగా మార్చి సమతా బాలల గ్రంథాలయాన్ని ప్రారంభించడం చాలా గొప్ప విషయమని కొనియాడారు. గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలని, విద్యార్థులు క్రమం తప్పకుండా గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు చదువుకోవాలన్నారు. గ్రంథాలయంలో దినపత్రికలతో పాటు విద్యార్థులకు అవసరమయ్యే పుస్తకాలు లభిస్తాయని, వాటిని ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు . అనంతరం సమతా ఫౌండేషన్ సభ్యులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భోజనాలు వడ్డించి, ఆరగించారు. సామాజిక సేవా కార్యకర్త, రిటైర్డ్ పోలీసు దేవి లక్ష్మీనరసయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో బౌద్ధ మహాసభ నాయకులు దుర్గం ప్రేమ్ కుమార్, రత్నం బాబురావు, సమతా సైనిక దళ్ నాయకులు దూట రాజు, కుమ్మరి యువరాజ్ , చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, జిమ్మిడి శాంతి కుమార్, సానపురి శ్రీనివాస్, ఆత్రం హరీష్, దాసరి వంశీ, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు పెగడపల్లి నారాయణ, బూడిద మహేందర్, మేర జేఏసీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గూడూరు లవన్ కుమార్, ఐఎఫ్టియు నాయకులు జనగామ రాజన్న, సంతోష్, రామటంకి మల్లేష్ , నేతకాని సంఘం నాయకులు దుర్గం వెంకట నరసయ్య, రామటంకి రమేష్, చందనగిరి శంకర్, జి సతీష్, కుమార్ గౌడ సంఘం నాయకులు పరకాల మురళి, మాల సంఘం నాయకులు మేకల పోశం, ఈసారపు కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మేరుగు అభిషేక్ మూడో డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నాసా సునీత,అన్నపూర్ణ కాలనీ మహిళలు మెరుగు దేవమ్మ, ఈదునూరి మల్లమ్మ ,ఈదునూరి ప్రమీల, గట్టుపల్లి నిరుపమ, బురిడీ మల్లమ్మ, ప్రియా, శిరీష , విద్యార్థినీ విద్యార్థులు పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.



# తొవ్వ

సామాన్యుని ఆవేదన అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి 01 సంచిక 289 మంగళవారం తేదీ :13-05-2025


## సాగంటి మంజులకు "కళా కిరీటి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరు లో ప్రపంచ తెలుగు సాహితీ సంబరాల్లో హనుమకొండ గోపాలపురానికి చెందిన ఆర్టిస్ట్, లెక్చరర్, సాగంటీస్ ఆర్ట్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షురాలు మంజులకు "కళా కిరీటి" అవార్డ్ అందజేశారు

# గ్రామీణ విద్యార్థుల ప్రతిభకు గౌరవం,...

## విద్య కోసం హనుమండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుంది ..

## పదవ తరగతి ఫలితాల్లో మెరిసిన విద్యార్థులకు ఝాన్సి రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్

తొవ్వ , పాలకుర్తి ,మే 12:
గ్రామీణ విద్యార్థులు పట్టుదలతో అనుకున్న లక్ష్యాలను సాధించాలని మీ వెనుక ఝాన్సి రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి అన్నారు . సోమవారం డాక్టర్ హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామీణ విద్యార్థుల ప్రతిభకు గౌరవంగా పదవతరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అండగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు హాజరయ్యారు.. వారు ప్రత్యేకంగా విద్యార్థులను ప్రోత్సహిస్తూ మాట్లాడుతూ .పల్లెల్లో చదువుతున్నా, పట్టుదలతో చదువుకుంటూ ఉన్నత ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను సత్కరించడం అనేది ఒక సాంఘిక బాధ్యత.అని ఇలాంటి కార్యక్రమాల వల్ల చదువులోనే కాక, జీవితంలో విజయం సాధించాలనే స్ఫూర్తి విద్యార్థులకు కలుగుతుందన్నారు . ఝాన్సి రాజేందర్ రెడ్డి ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని . రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి ఆదర్శ కార్యక్రమాలు విస్తరించాలి, అని వారు పేర్కొన్నారు..ట్రస్ట్ చైర్మన్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..విద్య అనేది మానవ జీవితంలో మార్పును తీసుకురాగల సాధనం. గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు లేకపోయినా, వారు చూపించే పట్టుదల ఎంతో ఆశాజనకంగా ఉంటుంది. అటువంటి విద్యార్థులను గుర్తించి



ప్రోత్సహించడం ద్వారా వారి భవిష్యత్తుకు మార్గదర్శనం చేయడమే మా లక్ష్యం. ఈ ట్రస్ట్ ద్వారా భవిష్యత్తులో మెరుగైన విద్యా అవకాశాలు, ఆరోగ్య సేవలు అందించేందుకు మేము కృషి చేస్తాము..ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, ట్రోఫీలు, నగదు బహుమతులు అందించబడినాయి. ఈవెంట్లో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. కొందరు తల్లిదండ్రులు కన్నీళ్లతో తమ పిల్లల విజయాన్ని చూసి ముచ్చటపడ్డారు. ఉపాధ్యాయులు, గ్రామస్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ విద్యార్థులు కూడా కార్యక్రమానికి హాజరై, వారి అభినందనలు తెలిపారు...



# ప్రపంచ మానవాళికి మార్గదర్శి గౌతమ బుద్ధుడు...

**గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్**

తొవ్వ,మహబూబాబాద్ ,మే 12:



ప్రపంచ మానవాళికి మార్గదర్శి గౌతమ బుద్ధుడు అని అయన మార్గం నేటి సమాజానికి జ్ఞాన రూపం అని గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్ అన్నారు . సోమవారం గౌతమ బుద్ధుని జయంతి సందర్భంగా స్థానిక కోర్ట్ సెంటర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు గిరిజన సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో దళిత, గిరిజన ప్రజా సంఘాలతో కలిసి గౌతముడి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్ హాజరై మాట్లాడుతూ గౌతమ బుద్ధుడు శాంతిని, అహింస మార్గాన్ని బోధించి ప్రజ్ఞాశీలం, కరుణ, మైత్రి అస్పృశ్యత, కులవివక్షత అసమానతలను తొలగించాలని కుల రహిత సమాజం కోసం పునాదులు వేశాడని, అహింస మార్గంలో నడవాలని అష్టంగాలు, పంచశీలలు సమాజానికి అయన పునాది వేసి ఈ సమాజానికి మార్గం చూపించాడని, ప్రపంచ చరిత్రలో మొట్టమొదటిసారిగా స్వేచ్ఛ, సమానత్వం స్త్రీల సమానత్వం గూర్చి బుద్ధుడు బోధించాడని, సమతా మమతను కరుణ జాలిని చూపిస్తూ దళిత, పీడిత వర్గాల స్త్రీల విముక్తి కోసం సన్మార్గాన్ని చూపించిన గొప్ప మహోన్నతమైన వ్యక్తి బుద్ధుడని ఆయన శిష్యులే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, సామ్రాట వీర అశోక చక్రవర్తి వీరంతా బుద్ధుని మార్గంలో ప్రయాణించే ప్రపంచ మేధావులుగా వెలుగొందారని అన్నారు. ప్రస్తుత సమాజం మొత్తం కూడా హింస, స్త్రీలపై దాడులు, దోపిడీ అనేక రాజ్య హింసకు ప్రేరేపిస్తూ అసమానతలతో కూడిన ఈ రోజుల్లో బుద్ధుడి మార్గమే సమ సమాజ స్థాపనకు ఏకైక మార్గమని ఈ బుద్ధుడి ఆలోచనలతో ఈ సమాజం నడవాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాసం ఆనంద్ కుమార్ న్యాయవాది, డాక్టర్ పరికిండ్ల అశోక్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి,ఎల్ హెచ్ పై ఎస్ జిల్లా అధ్యక్షులు ఆంగోత్ చందులాల్, తిప్పర్తి శ్రీధర్ ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, బెజ్జం ఎల్లేష్ మలమానాడు రాష్ట్ర కార్యదర్శి, జలంధర్ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు, కొప్పుల రమేష్ సామాజవాది పార్టీ జిల్లా అధ్యక్షులు, బాదావత్ సురేష్ సేవాలాల్ సేనా నాయకులు, హెచ్ నాగరాజు, కరత్ కుమార్ విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి కేంద్రం వద్దే వడ దెబ్బతో రైతు మృతి ..




తొవ్వ ,ప్రతినిధి,మే 12:
వడదెబ్బతో ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతు మృతి చెందిన ఘటన మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలంలోని పోచంపల్లి గ్రామంలో జరిగింది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గంట్లకుంట సబ్మిస్ కుంట తండా కు చెందిన గుగులోతు కిషన్ (51) ఐకెపి కేంద్రం వద్ద ధాన్యం కాంట కోసం రాగ కొంత ఆలస్యం కాగా రైతు మృతి చెందినారు

## ఆయిల్ పామ్ తో అధిక లాభాలు ..

**ఆయిల్ పామ్ తోటలను సందర్శించిన ఉద్యాన విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ఎ. భగవాన్**



తొవ్వ ,ప్రతినిధి మే 12:
ఆయిల్ పామ్ ఉద్యాన పంటలను పరిశీలించిన శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ఎ. భగవాన్.సోమవారం ఆయిల్ పామ్ మరియు ఉద్యాన పంటలను శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ఎ. భగవాన్ జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్నతో కలిసి బేతోలు, మాధాపురం, రాయినిపట్నం, తదితర గ్రామాలలో సాగులో ఉన్న ఆయిల్ పామ్, ఉద్యాన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ రైతులకు మేలైన యాజమాన్య పద్ధతులను, పంట మార్పిడి చేసి మార్కెట్ డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, పూలు, మల్బరీ, మునగ, వెదురు, తేనె టీగల పెంపకం, మొదలైన వాటిని చేపట్టి రైతులు ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం డీన్ డాక్టర్ చీనానాయక్, శాస్త్రవేత్తలు డాక్టర్ కె. నాగరాజు, ఎ. ప్రశాంత్, ఆర్. కె. వేంకట లక్ష్మి, ఆర్. శ్రీనివాస రావు, సూపరింటెండెంట్, జి. కరుణాకర్, జూనియర్ తదితరులు పాల్గొన్నారు.

తొవ్వ ,మునుగోడు
,మే 09:
ఉచిత వేసవి శిక్షణ
శిబిరమును
ఉపయోగించుకోవాలని
జిల్లా యోజన, క్రీడల
అధికారి కేదార్
ఆంజనేయులు అన్నారు
సంస్థాన్
నారాయణపురం
మండల కేంద్రంలో
నిర్వహిస్తున్నటువంటి
ఉచిత వేసవి శిక్షణ
శిబిరములను జిల్లా
యోజనక్రీడల అధికారి
మంగళవారం
పరిశీలించారు . ఈ
సందర్భంగా ఆయన
మాట్లాడుతూ స్పోర్ట్స్
క్లబ్ నారాయణపురం
జిల్లా యువజన క్రీడల
కార్యాలయం ద్వారా
సంయుక్తంగా
నిర్వహిస్తున్నటువంటి
ఉచిత వేసవి శిక్షణ
శిబిరమును 8 నుంచి
14 సంవత్సరాలలోపు
బాల బాలికలు
వినియోగించుకోవాలని
క్యాంపు
నిర్వహిస్తున్నటువంటి
కోర్టులకు తగిన
సూచనలు సలహాలు
ఇవ్వడం జరిగినదని
తెలిపారు శిక్షణ
అనంతరము
క్రీడాకారులకు
ధృవపత్రాలను
అందజేయడం
జరుగుతుందని ఈ
అవకాశమును ప్రతి
ఒక్కరూ
ఉపయోగించుకోవాలనా
్నరు

# పాలకుర్తి ఆర్టీసీ బస్టాండ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే యశస్విని




తొవ్వ ,ప్రతినిధి ,మే 07:
పాలకుర్తి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ను మంగళవారం పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. బస్టాండ్‌లో ఉన్న వాస్తవ పరిస్థితులను పరిసరాలను కూడా పరిశీలించారు అనంతరం ప్రయాణికులతో ముఖాముఖి మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న సౌకర్యాల లోపాలను అడిగి తెలుసుకున్నారు..ఈ సందర్భంగా పలువురు ప్రయాణికులు తాగునీరు సౌకర్యం లేకపోవడాన్ని, భద్రతా పరికరాలు లేకుండటాన్ని, కాంపౌండ్ వాల్ లేదంటూ గోడులేని స్థితిని ఎమ్మెల్యే వివరించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ప్రయాణికులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణించేందుకు బస్టాండ్‌లో తగిన సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకుంటాంఅన్నారు . త్వరలోనే పాలకుర్తి ఆర్టీసీ బస్టాండ్‌లో తాగునీటి సౌకర్యం, సీసీ కెమెరాలు, కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపడతాం అని స్పష్టం చేశారు..అలాగే, బస్టాండ్ పరిసరాల్లో పారిశుధ్య పరిరక్షణకూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. ప్రయాణికుల సౌకర్యమే ప్రభుత్వ ప్రాధాన్యత అని, ప్రజల అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు..ఈ తనిఖీ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ఆర్టీసీ అధికారులు, పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లి జాతరల్లో పాల్గొన్న పాలకుర్తి ఎమ్మెల్యే

తొవ్వ , పాలకుర్తి , మే 06:





కొడకండ్ల మండల కేంద్రంలో మంగళవారం జరిగిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పండుగలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పాల్గొన్నారు. అలాగే అదే మండలంలోని సీఎం తండా గ్రామంలో నిర్వహించిన శ్రీ ఎల్లమ్మ దుర్గమ్మ తల్లి పండుగలకు మండల అధ్యక్షులు సురేష్ ఆహ్వానం మేరకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు ..ఈ సందర్భంగా స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో తల్లులకు పూజలు చేశారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే తల్లుల దివ్య దర్శనం తీసుకుని, గ్రామ ప్రజల అభ్యున్నతికి, మంచి వర్షాలు కురవాలని, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థించారు..ఈ కార్యక్రమంలో మండల నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. గ్రామస్తులు ఎమ్మెల్యే గారిని ఆదరించి స్వాగతం పలికారు.

## ప్రేమవేధింపులకు బాలిక బలి

ఇంస్టా గ్రామ్‌లోయువకుడు అసభ్యకర మెసేజ్ లు

**ఉరి వేసుకుని బాధితురాలు బలవన్మరణం రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ లో దారుణం**



తొవ్వ , మంచాల , మే 06:
రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటుచేసుకుంది ప్రేమ వేధింపులు తాళలేక రంగనాయకులగుట్ట ప్రాంతానికి చెందిన ఓ బాలిక ఆత్మహత్య చేసుకున్న ఘటన వెలుగులోకి వచ్చింది . మృతురాలి బంధువులు తెలిపిన వివరాలు ప్రకారం . కనుగూరి విజయ్, తిరుపతమ్మ దంపతులకు ఇద్దరు అమ్మాయిలు, ఒక కుమారుడు ఉన్నారు. వీరి చిన్న కుమార్తె మీనాక్షి (13) ఇటీవల 9వ తరగతి పూర్తి చేసింది. స్థానికంగా ఉంటున్న పానుగోటి రోహిత్ అనే యువకుడు కొంత కాలంగా ప్రేమ పేరుతో బాలికను వేధిస్తున్నాడు. రోహిత్ తన తమ్ముడి ఇంస్టా గ్రామ్ లో నుంచి బాలికకు అసభ్యకర మైన మెసేజ్లు పంపినట్లు యువతి తండ్రి విజయ్ తెలిపాడు. రోహిత్పై చర్యలు తీసుకోవాలని మీనాక్షి కుటుంబ సభ్యులు రెండు రోజుల కింద పోలీస్ట్ షన్ లో ఫిర్యాదు చేశారు. దీంతో నిన్న రోహిత్మీనాక్షిని బెదిరించాడని, దీంతో మనస్తాపానికి గురైన బాలిక ఆత్మహత్య చేసుకుందని కుటుంబస భ్యులు ఆరోపిస్తున్నారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితురాలి కుటుంబసభ్యులు, బంధువులు పోలీస్ స్టేషన్లో మరో ఫిర్యాదు చేశారు. హయత్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# దాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

## రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి




యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: మే 04

రామన్నపేట మండలంలో దాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలును వేగవంతం చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు వెంటనే జమ చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య ప్రభుత్వ యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నీర్నెంల గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి అనంతరం మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో దాన్యం పోసి నెలలు గడుస్తున్నా కొనుగోలు వేగవంతం కాకపోవటంతో వాతావరణంలో మార్పులు, వర్షాల మూలంగా రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు.పట్టాలు కిరాయికి తేవడంతో ఆర్థిక భారం అవుతుందని అన్నారు. లారీల కొరత ఉండటంతో అన్లోడింగ్ ఆలస్యమవుతుందన్నారు. లారీలు, గన్నీ బ్యాగుల కొరతను నివారించాలన్నారు.ఎ గ్రేడ్ దాన్యాన్ని కూడా బి గ్రేడ్ దాన్యంగా కొనుగోలు చేయడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. దాన్యం కొనుగోలు చేసిన 48గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలన్నారు. ఇప్పటికే నీరు లేక పంటలు ఎండిపోయిన మరియు వడగాండ్ల వానతో మరింత నష్టపోయిన్న రైతులు మార్కెట్లో పోసి కాలయాపన చేయడంతో ఆందోళన చెందుతున్నారని వెంటనే అధికార, ప్రభుత్వ యంత్రాంగం చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, రైతు సంఘం మండల కార్యదర్శి బోయిని ఆనంద్,జిల్లా కమిటీ సభ్యులు బల్గురి అంజయ్య, మాజీ వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్, బండ జగన్మోహన్ రెడ్డి, నాగటి అంజయ్య, బోయిని మల్లేశం తదితరులు పాల్గొన్నారు

## ఖానాపురం మండల బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం.....

### ముఖ్య అతిథులు వరంగల్ జిల్లా హడక్ కమిటీ బాధ్యులు ఎండి చాంద్



తొవ్వ, ఖానాపురం, ప్రతినిధి, మే04: ఖానాపురం మండల కేంద్రంలోని పాత గ్రామపంచాయతీ ఆవరణంలో ఖానాపురం మండల బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా హాడ్ హక్ కమిటీ బాధ్యులు ఎండి చాంద్ పాషా, మడిపెద్ది వెంకన్న, మద్దికుంట్ల యాదగిరి హాజరైనారు. ఈ యొక్క సమావేశంలో బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం మండల నూతన కమిటీని వీరి యొక్క ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు గాదరి మల్లయ్య, ఉపాధ్యక్షులు ఎస్ కే చిన్న యాకూబ్, ప్రధాన కార్యదర్శి జన్ను జంపయ్య, సహయ కార్యదర్శి ఎండి యాకూబ్, కోశాధికారి జెర్రిపోతుల అజయ్, గౌరవ అధ్యక్షులు ఎస్కే సైదులు, ముఖ్య సలహాదారులు మాసాని సంపత్, గుగ్గిళ్ళ రాజు, కార్యవర్గ సభ్యులు కాసర్ల గట్టు మల్లు, బొడ్డుపల్లి మొగిలి, జన్ను సాంబయ్య, కుడి మాల సారంగం, ఎస్.కె మొహమ్మద్, ఎస్కే బెరం సైదులు, ఎస్కే సాజిత్ పాషా, రాజు, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ సంస్థాగత నిర్మాణం కోసం పనిచేయాలి

### స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ గెలుపు కోసం పనిచేయాలి

### మహిళా కాంగ్రెస్ సంస్థాగత జిల్లా ఇన్చార్జి రవళి రెడ్డి.



తొవ్వ ,మహబూబాబాద్ ప్రతినిధి ,మే 09: పార్టీ సంస్థాగత నిర్మాణం కోసం మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు కృషిచేయాలని మహిళా కాంగ్రెస్ సంస్థాగత జిల్లా ఇన్చార్జి రవళి రెడ్డి అన్నారు ఆదివారం స్థానిక మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్మాణ సన్నాహక సమావేశం నిర్వహించారు జిల్లా ఇన్చార్జి రవళి రెడ్డి మాట్లాడుతూ ఏఐసీసీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఆదేశాలమేరకు మహబూబాబాద్ లో కార్యక్రమం నిర్వహిస్తున్నామని గతంలో కాంగ్రెస్ పార్టీకి పనిచేసి కుటుంబాన్ని సైతం లెక్కచేయకుండా పార్టీ కోసం కష్టపడినటువంటి కార్యకర్తలను గుర్తించి వారికి పార్టీలో ప్రథమ స్థానం కల్పించి వారికే పదవులు ఇస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి , స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ , వెన్నెం శ్రీకాంత్ రెడ్డి , మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూరి

# గొల్ల కురుమలకు రెండు లక్షల నగదు బదిలీ అమలు చేయాలి....

## సొసైటీ ఎన్నికలు పశుసంవర్ధక శాఖ ఆధీనంలోనే నిర్వహించాలి.

## జీఎంపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్

తొవ్వ మహబూబాబాద్ మే 4.:






ప్రభుత్వంగొల్లకురుమలకు 2లక్షల నగదు బదిలీ ద్వారా రెండోవిడుత గొర్రెల పంపిణీ చేస్తామని ఇచ్చిన హామినిచ్చి అమలు చేయాలని గొల్ల కాపర్ల గ్రామీణ సహకార సంఘాలకు ఎన్నికలు పాత పద్ధతిలోని పశు సమర్ధక శాఖ ద్వారానే ఎన్నికలు జరపాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం గొర్రెల మేకల పెంపకదారుల సంఘం జిల్లా కమిటీ సమావేశం మహబూబాబాద్ జిల్లా కేంద్రం సంఘం కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు పయ్యావుల మల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు . ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ హాజరై మాట్లాడుతూ, గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వం గొల్ల కురుమలను మోసం చేసినట్టే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో గొల్ల కురుమలకు 2 లక్షల నగదు బదిలీ ద్వారా రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తామని తమ మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. కానీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా హామీని నెరవేర్చకుండా పాత ప్రభుత్వం అడుగుజాడల్లో నడుస్తుంది. అవినీతి సాకుతో నేటి ప్రభుత్వం గొర్రెలివ్వకుండా డి.డి.ల డబ్బులు రిటర్న్ ఇవ్వడం విడ్డూరంగా ఉంది. పశువైద్యశాలల్లో ఎలాంటి మందులు అందుబాటులో ఉండటంలేదు. రెండేండ్ల నుండి కనీసం నట్టల మందులు కూడా ఇవ్వటంలేదు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీరోజు వీధి కుక్కల దాడులు, రకరకాల ప్రమాదాల్లో వందలాది గొర్రెలు చనిపోతున్నాయి. గొర్రెల కాపరులపై రాష్ట్ర వ్యాప్తంగా ఫారెస్టు అధికారుల దాడులు పెరుగుతున్నాయి. రైతు భీమా ఉందనే కారణం చూపి ప్రమాదవశాత్తు మరణిస్తున్న గొర్రెల కాపరులకు ఎక్స్రేషియో ఇవ్వడంలేదన్నారు . రోజురోజుకు గొర్రెల దొంగతనాలు పెరిగిపోతున్నాయి. గొల్లకురుమల సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఒక స్పష్టమైన విధానం లేదు. ఇప్పటికీ పశు సంవర్ధక శాఖకు ప్రత్యేక మంత్రి లేరు. ముఖ్యమంత్రి దగ్గరే ఆ శాఖ ఉండటంతో ఎవరిని కలిసే అవకాశం ఇవ్వటం లేదు. శాఖకు శాశ్వత డైరెక్టర్ను, ఇతర అధికారులను నియమించడంలేదు. సమస్యలను ఎవరికి మొర పెట్టుకోవాలో అర్థం కాని స్థితిలో గొర్లకాపరులున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురి అవుతున్నారూ ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లను పరిష్కరించాలని, లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో జి.ఎం.పి.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్, జిల్లా నాయకులు కొమ్మనబోయిన యాకయ్య గంద్రకోటి కుమార్ , దూదిమెట్ల మోహన్ రావు చిత్తారి సోమన్న, ఆమడగాని రఘు, శ్రీను, తండ మహేష్, గజ్జి మల్లేష్ ,సత్తి ధోని కొమ్మనబోయిన వెంకన్న, రాజు, దేవన బోయిన మల్లేష్, సోమన బోయిన లింగయ్య, నదునూరి లింగయ్య శంకర్, కొండ రాము, బయ్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కవి సమ్మేళనానికి దేవులపల్లి రమేశ్ కు ఆహ్వానం

తొవ్వ సిద్దిపేట, నంగునూర్ మే 04:




సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన కవి రచయిత దేవులపల్లి రమేశ్ కు హైదరాబాద్ లో ఈ నెల 8వ తేదీ న త్యాగరాయ గాన సభ చిక్కడపల్లిలో జరిగే తెలుగు భాషకు పట్టాభిషేకం, , తెలుగు భాషా చైతన్య సమితి, 12వ వార్షికోత్సవం వేడుకలో అంతర్జాతీయ కవి సమ్మేళనం లో తెలుగు బాష అంతర్జాతీయ సదస్సు,లో పాల్గొనాల్సిందిగా వ్యవస్థాపక అధ్యక్షులు పి.బడేసాబ్, సమన్వయకర్త డాక్టర్ వి. జయప్రకాష్, కవి సమ్మేళనం నిర్వాహకులు డా.రాధా కుసుమ తనకు ఆహ్వానం పంపినట్లు దేవులపల్లి రమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో అవకాశం రావడం చాలా సంతోషకరమని, తెలుగు భాష గొప్పతనం, గురించి కవితా గానం చేస్తున్నట్లు రమేశ్ పేర్కొన్నారు. ఇంతటి మంచి అవకాశం వచ్చినందుకు సంతోషిస్తున్నానని తెలుగు భాష అభివృద్ధి కొరకు కృషి చేస్తానని తెలుగు భాషను కాపాడుకోవాల్సిన ప్రతి తెలుగు వారి మీద ఉందని అన్నారు.

## కిరాణా వర్తక సంఘం జిల్లా అధ్యక్షునిగా సోమ రత్నశేఖర్ ఘన విజయం

తొవ్వ .ప్రతినిధి మే 04:

మహబూబాబాద్ జిల్లా కిరాణా వర్తక సంఘం జిల్లాఅధ్యక్షునిగా సోమ రత్నశేఖర్ ఘన విజయం.మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని కిరాణావర్తకసంఘంభవనంలో కిరాణం అండ్ జనరల్ వర్తక సంఘం ఎన్నికలు హోరాహోరీగా సాగాయి. ఈ...ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడిగా సోమరత్నశేఖర్ ఘన విజయం సాధించారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా బద్రీనాథ్, జిల్లా కోశాధికారిగా గుండా మధురెడ్డి ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా జిల్లాఅధ్యక్షులు సోమ రత్నశేఖర్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఆశీర్వదించి, ఈపదవులు ఇచ్చిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.